నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 08. 2025 | www.navatelangana.com

అర్హులైన వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్



నవతెలంగాణ-జడ్చర్ల

అర్హులైన వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రజా సంఘాల డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు తక్షణమే వారి అకౌంట్లో 12 వేల రూపాయలు జమ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జడ్చర్ల మున్సిపల్ పట్టణంలోని 5వ వార్డు (నాగసాల) లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అర్హులైన వ్యవసాయ కూలీలను ఇల్లులు తిరిగి సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సెంటు భూమి లేక కూలి పైనే ఆధారపడి జీవిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోకుండా బ్రతుకులు వెళ్లదీస్తున్నారు నాగసాల వార్డు పరిధిలో దాదాపు 100 కుటుంబాలు సెంటు భూమి లేక బాదేపల్లి వ్యవసాయ మార్కెట్లో, అడ్డమీది కూలీలుగా, హెూటల్లో పనిచేస్తూ, ఇంటి పని వారాలుగా, పరిశ్రమల్లో రోజువారి కూలీలుగా పనిచేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు మారిన పాలకులు అధికారంలోకి వచ్చిన వ్యవసాయ కూలీల పరిస్థితుల్లో ఎటువంటి మార్పు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ దారులకు బడా కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా రాయితీలను ఇస్తూ వ్యవసాయ కూలీలను మాత్రం బానిసలుగా మార్చడం జరిగిందని ఆయన మాట్లాడారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారిని గుర్తించి పైరవీ కారులకు చోటు ఇవ్వకుండా వారి యొక్క అకౌంట్లో 12 వేల రూపాయలు జమ చేయాలని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, అదేవిధంగా మహిళా పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా మహిళా సంఘం, రైతు సిఐటియు ప్రజా సంఘాల నాయకులు జయరాములు, సుందరమ్మ బాలమ్మ తో పాటు లబ్ధిదారులు కుమ్మ నందిని, యాదమ్మ రాధిక ఎం చంద్రకళ సరస్వతి, రమణమ్మ ,సువర్ణ, పుష్పలత ,సరస్వతి, బొగ్గు శాంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి.

- జిల్లా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఇందిరా



నవతెలంగాణ- నవాబ్‌పేట

విద్యార్థులు బాల్యం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఇందిరా అన్నారు.మంగళవారం మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ అధికారులు ఇందిరా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాలకార్మిక, ప్రాథమిక హక్కులు, విద్యా హక్కు చట్టాల పైన పూర్తిగా అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి చట్టాలకు లోబడి వ్యవహరించాలని సమాజానికి ఆటంకం కావద్దని అందరు మంచి విద్యార్థులుగా తయారు కావాలని చైల్డ్ లేబర్ యాక్టు గురించి బాల నేరాల గురించి చట్టాల గురించి హక్కుల గురించి పూర్తిగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్ సీనియర్ సిటిజెన్లు ఫోరం అధ్యక్షుడు చిగుళ్లపల్లి నర్సింలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల కవాతు ప్రదర్శన విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ల సురేష్ మాదిగ



నవ తెలంగాణ- మిడ్జిల్

మందకృష్ణ మాదిగ పిలుపు మెరకు ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 07 ఈనాడు హైదరాబాదులోని ట్యాంక్ బండి జరిగే లక్ష డప్పులు -వేయి గొంతుల కళాకారుల కవాతు ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన కళాకారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కళాకారుల కమిటీలు అన్ని గ్రామాలలో మండల కేంద్రాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని గ్రామాల నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు.డప్పు సంఘ జిల్లా అధ్యక్షులు. రొట్టె శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము కృష్ణ సమక్షములో మండల కమిటిని అనుకున్నారు. గౌరవ అధ్యక్షులు సురేష్ మాదిగ రసమల చెన్నయ్య కావాలి వెంకటయ్య అధ్యక్షులుగా కొమ్ము వంశీ ఉపాధ్యక్షులుగా బరిగెలా వెంకటయ్య, ధనరాజ్,మనోజ్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్‌సహాయ కార్యదర్శిలు బరిగెలా యాదయ్య,రాజు, దుబ్బ రాము,పరుశురాంకోశాధికారి ఆంజనేయులు కార్యవర్గ సభ్యులుశ్రీధర్, జంగయ్య, హరికృష్ణ, బాలస్వామి, వంశీ,శ్రీకాంత్, మహేందర్,మహేష్,అంజి,గణేష్, మల్లేష్ తదితరులను ఏకగ్రీయంగా ఎన్నుకున్నారు.

భూమి లేని నిరుపేదలకు స్మశాన వాటిక దిక్కు..?

నవతెలంగాణ -బాలానగర్

తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన పేద ప్రజల కోసం స్మశాన వాటికలో నిర్మించారు.మంగళవారం కోమటి నీలమ్మ ఉడిత్యాల గ్రామంలో నిర్మించిన స్మశాన వాటికలో దహన సంస్కరణలు చేశారు. అప్పటి ప్రభుత్వం నిర్మించిన స్మశాన వాటికలు నేడు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఒడిత్యాల గ్రామం మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ తెలిపారు. మృతురాలు గ్రామానికి ఆడపరచు కావడంతో భూమి లేకపోవడంతో స్మశాన వాటికలో దహన సంస్కరాలు నిర్మించినట్లు తెలిపారు.ఈ స్మశాన వాటికలో దాన సంస్కరాలు చేయడం ఇదే ప్రథమం.

దామోదర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ

నవతెలంగాణ -నవాబ్‌పేట..

మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంటనే కారూర్ గ్రామానికి వెళ్ళి ప్రమాదం సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 45లో 89.42 లక్షలతో సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,ఇతర అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో ఒక్క సంవత్సరం కాలం లో 120 కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయించి ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి కాలనీలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యా వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , కౌన్సిలర్ మాధవీలత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, నాయకులు చిన్న, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డిఇ నర్సింహా, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోజనం లేని పారిశ్రామిక కేంద్రాలు

- భూములు ఉన్నా.. పరిశ్రమలు సున్నా
- మౌళిక వసతులు లేక మూతపడుతున్న కంపెనీలు
- రోడ్డున పడుతున్న కార్మికులు

పాలమూరులో పరిశ్రమల ఏర్పాటు పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఏకపక్ష విధానం తెచ్చి దరఖాస్తు చేసుకున్న వారంలోనే మంజూరు చేస్తామన్న నిబంధనలను గాలికి వదలిపెడుతున్నారు. బ్యాంకు నుంచి ఆర్థికసహాయంతో పాటు భూమి, విద్యుత్ వంటి మౌళిక వసతుల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడం వల్ల కంపెనీల ఏర్పాటు జరగడం లేదు.ముఖ్యంగా ఇదివరకు నడుస్తున్న పాత కంపెనీలు మూత పడుతున్నాయి. మౌళిక వసతుల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యువజన సంఘాలు కోరుతున్నాయి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశ్రమలకు అనుకూల పరిస్థితులు ఉన్నాయి. టీపీఐఐసీ ఆధ్వర్యంలో పలు చోట్ల భూములను సేకరించారు. జడ్చర్ల మండలం పోలెపల్లి సెజ్, పాలెం తధితర చోట్ల సుమారు 2వేల ఎకరాలు కంపెనీల కోసం భూములను సేకరించారు. కంపెనీల ఏర్పాటుపై పాలకులు తీసుకునే నిర్ణయాల వల్ల పారిశ్రామిక బస్తీలు చిన్నబోతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 150 కంపెనీలున్నాయి. 1890 కంపెనీల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో 187 రిజక్టు అయ్యాయి. 184 కంపెనీలకు బ్యాంకులు ఆర్థిక సహాయం కోరగా అందులో 60 యూనిట్లకు బ్యాంకులు అంగీకారం తెలపగా 18 కంపెనీలకు సబ్సిడీ విడుదల చేశారు. నాగర్‌కర్నూల్‌లో 140, గద్వాలలో 89, వనపర్తిలో 67, నారాయణపేటలో 90 కంపెనీలున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 2560 కంపెనీల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిపై త్వరగా నిర్ణయం తీసుకుంటే కంపెనీల ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి.

కానరాని పీఎంఇజీపీ

జిల్లాలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంటు పథకంలో భాగంగా కంపెనీలను



ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రకటన జారీ చేసింది.ఇందులో జనరల్ కేటగిరిలో లబ్ధిదారుల వాట 10 శాతం గ్రామీణ ప్రాంతంలో అయితే పట్టణ ప్రాంతంలో 15శాతం 25శాతం సబ్సిడీ ఉంటుంది. ఎస్సీ,ఎస్టీ, బీసీలకు లబ్ధిదారుల వాట 5 శాతం, పట్టణ ప్రాంతంలో అయితే 25 శాతం సబ్సిడీ 35 శాతం ఉంటుందన్నారు. పాడి, పాలు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఒంటెలు, గుర్రాలు, గాడిదలు, కోళ్ళ, గుడ్లు, మాసం తధితర వాటి పెంపకం కోసం ఎవరైనా కంపెనీలు ఏర్పాటు కోసం ముందుకోస్తే.. కేంద్రం నిధులు ఇవ్వాల్సింది. కాని ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకంపై ఎటువంటి అవగహన కల్పంచడం లేదు. ఇప్పటికైనా వెనుకబడిన పాలమూరులో కేంద్ర పథకాలపై అవగహన కల్పించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి



జిల్లాలో కంపెనీల ఏర్పాటు కోసం మౌళిక వసతులు పుష్కలంగా ఉన్నాయి. పక్కనే రైల్వే విమాన యానం, జాతీయ రహదారి కృష్ణ, గోదావరి నదులు న్నాయి. వీటి ద్వారా అనేక కంపెనీలు ఏర్పాటు చేయవచ్చు. జిల్లాలో ఉన్న మౌళిక వసతులు ఉపయోగించుకొని కంపెనీల ఏర్పాటుపై దృష్టి సారించాలి.

కురుమూర్తి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్ జిల్లా

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

- రవాణా శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ హాజరు
- రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెస్టివల్
- విద్యార్థులకు, సందర్శకులకు అవగాహన



నవతెలంగాణ -జడ్చర్ల

రాష్ట్ర స్థాయి వైజ్ఞానికతో ప్రజల్లో చైతన్యం తీసుకోస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని పోలేపల్లి సెజ్ ఎస్వికేయం పాఠశాల రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెస్టివల్ (ఎగ్జిబిషన్)2024-25 నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూధన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్,శాసనమండలి సభ్యులు ఏబీఎన్ రెడ్డి సందర్భంగా మంత్రి బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని వేడుకలను ఘనంగా ప్రారంభించి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారం భించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వికె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పోలీసులు, యువకులు బైక్



ర్యాలీలో పాల్గొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా విద్యార్థులకు, సందర్శ కులకు అవగాహన కల్పించనున్నారు. నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని పోలీసులు తెలిపారు.నెల 7,8,9 తేదిలల్లో విస్తత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో కలసి పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి ,ప్రవీణ్ కుమార్, చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి,మంజులా దేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఉన్నారు.









ముగిసిన మైసమ్మ జాతర బ్రహోత్సవాలు

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరు

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహెూత్సవాల సందర్భంగా మంగళవారం దేవి అవతారంలో భక్తులకు మైసమ్మ తల్లి దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహ ణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో ఆకరిరోజు కాకర్ల పహాడ్ గ్రామ ప్రజలు నూటొక్క బోనాలు అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం ఎద్దుల బండ్ల



కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అలరించారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులు అయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి సన్నిధిలో భక్తులకు వరాలను ఇస్తూ కొలిచిన వారికి కొంగు బంగారం చేస్తూ అందరిని కాపాడే మహిమాన్వితమైన మహిమ గల తల్లి అని కొనియాడారు . కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ,ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాంనాయక్, కోట్ల రాజేష్ శ్రీహరి ,నవాజ్ రెడ్డి, రవిందర్ రెడ్డి ,కొల్లి నర్సింహులు, రఘువీర, శర్మ, బంక వెంకటయ్య ,యువత అధ్యక్షుడు నీలకంఠం నీల్య నాయక్ ,చిర్ర సత్యం, శివకుమార్, నారా యణరెడ్డి, నరెందర్ ,గోపాల్ యాదవ్ ,మైనోద్దీన్, నర్సింహులు, రాజు ,బక్క బాలయ్య, రాములు ,మల్లేష్ ,శ్రీనివాస్ చారి గణేష్ చారి, రాజు ,మల్లేష్ రికార్డు అసిస్టెంట్ గోపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొందల గడ్డలో గంజాయి మొక్కల పెంపకం

- యువకుడి బైండోవర్



నవ తెలంగాణ- మిడ్జిల్

బొందల గడ్డలో గంజాయి మొక్కలు పెంచుతున్న ఓ యువకుడిని అరెస్టు చేసి బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై నాగార్జున తెలిపారు.ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం మిడ్జిల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. జడ్చర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన బాబ్జి(20) గత కొన్నేళ్లుగా మిడ్జిల్ మండల కేంద్రంలో వెల్డింగ్ పనులు చేస్తూ వాళ్ల బంధువుల వద్ద ఉండేవాడు. గంజాయికి అలవాటుపడ్డ బాబ్జి ఎవరికి తెలియకుండా మిడ్జిల్ మండల కేంద్రంలోని బొందల గడ్డలో నాలుగు గంజా యి మొక్కలు పెంచాడు. బొందల గడ్డలో గంజాయి మొక్కలు పెంచు తున్నా రనే పక్కా సమాచారంతో సిఐ విప్లవ్ రెడ్డి, ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో మిడ్జిల్ మండల కేంద్రంలోని బొందల గడ్డకు వెళ్లి గంజాయి మొక్క లను స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలో వెల్డింగ్ షాప్ లో పనిచే స్తున్న నిందితుడు బాబ్జిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి ఎమ్మార్వో రాజు ముందు బైండోవర్ చేశారు. సుమారు లక్ష రూపాయల విలువైన గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు .

ఘనంగా క్రీడ దినోత్సవం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రెయిన్బో ఉన్నత పాఠశాల యజమాన్యం మంగళవారం క్రీడా మైదానంలో విద్యార్థులందరికీ ఘనంగా క్రీడలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మమత తెలిపారు. ఈ క్రీడలను కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ మహేష్ బాబు తో కలిసి క్రీడలను ప్రారంభించారు. పాఠశాలలోని ఒకటవ తరగతి విద్యార్థులు మొదలుకొని పదవ తరగతి విద్యార్థుల వరకు అన్ని రకాల క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాదారణ ద్వారా ఆడ దూడలను పంచుకోవాలి

- విజయ డైరీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడదూడలు పెంచుకుంటే రైతులకు లాభాలు వస్తాయి విజయ డైరీ రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వల్లభరావు పల్లి గ్రామంలో 52 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు కార్యక్రమానికి మాట్లాడారు. పశు గణన,కిసాన్ క్రెడిట్ కార్డ్స్, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, పథకాల గురించి పాడి రైతులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. దాణాని ఉపయోగించడం, దూడల సంరక్షణ టీకాల గురించి రైతులకు అవగాహన పశువైద్య సిబ్బంది కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి,అనుప శివరాజ్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ మమత, విజయ డైరీ మేనేజర్ ప్రణీత్, విజయ డైరీ గ్రామ ప్రెసిడెంట్ సత్యం, శివ, నరసింహ, జహంగీర్, సిబ్బంది శ్రీనివాసులు, సాగర్ గోపాలమిత్రులు-నరసింహ,యాదగిరి,వేణుగోపాల్, మల్లేష్ పాల్గొన్నారు.

ఉర్రూతలూగించిన వాలీబాల్ పోటీలు

నవాబ్ పేట: మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి పెద్దలు తమ స్వంత నిధులతో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసి రెండు రోజుల పాటు జరిగిన హోరాహోరీగా సాగిన పోటీలలో గెలుపొందిన మొదటి రెండవ బహుమతులను జట్లకు అందజేశారు ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకా రులను క్రీడల పట్ల ప్రోత్స హించలన్నారు.గ్రామీణ ప్రాంతంలో క్రీడల్లో ప్రతిభాగాల క్రీడాకారులు ఉంటారని వారిని వెలికి తీసే బాధ్యత గ్రామ పెద్దలదే అనే సదుద్దేశంతో పూలే అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు రాజకీ యాలకు అతీతంగా గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాల న్నారుకార్యక్రమంలో ఆర్గనైజర్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కొల్లూరు టోర్నీ నిర్వాహకులు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | జనవరి 08. 2025 | www.navatelangana.com

క్రీడలతో శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి

నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీర దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం మైదానంలో నిర్వహిస్తున్న జన మైత్రి క్రికెట్ పోటీల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ అధికారుల జట్టు, మీడియా ప్రతినిధుల జట్లు తలపడ్డాయి. రసవత్తరంగా సాగిన ఈ పోరులో ఏడు పరుగులు తేడాతో మీడియా జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు జీపు ప్రారంభం అనంతరం జిల్లాలో రోడ్డు భద్రత కోసం, ట్రాఫిక్ నియంత్రణకై పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన జీపును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్

నవతెలంగాణ -వనపర్తి

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పీ.మధుకర్ స్వామి సారధ్యంలోగ్రహణ మొర్రి, కాలిన గాయాలతో అవయవాలు వంకరలు, చేతి వేళ్ళు వంకరలు, జన్యుపర లోపంతో శరీరంపై విపరీతమైన వెంట్రుకలు పెరగడం వంటి సమస్యల నివారణకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, గ్రీన్ ల్యాండ్స్ ఆఫ్ లైన్స్ క్లబ్, సేవా భారతి ,మెర్సీ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 17, 18 తేదీలలో స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి జనవరి 20 నుండి 30 తేదీ వరకు ఉచితంగా సర్జరీలు చేస్తారని క్యాంపు కోసం నేటి నుండి మీ పేర్లను నమోదు చేసుకోవాలని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ అమెరికాకు చెందిన వైద్యులచే హైదరాబాదు నగరంలో ఓల్డ్ మల్లేపల్లి లోని సీతారాం బాగ్ డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరాలకు 9542433 427 నెంబరును సంప్రదించగలరు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తాం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ పెబ్బేరు

ఎలక్షన్ సమయంలో చెప్పినట్లుగానే తాను నిజాయితీగా నికార్సైన నాయకుడిగా పని చేస్తానని తప్పు చేస్తే చూపించాలని తలవంచుకొని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పెబ్బేరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.లావణ్య పెబ్బేరు, తోమాల పల్లెకు చెందిన రేణుకమ్మ, ఈడిగ వెంకటమ్మ తో పాటు పెబ్బేరు మండలానికి సంబంధించి 35 కళ్యాణ లక్ష్మి చెక్కులను, 64 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మెగా రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఇ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ తోమలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను నాయకులు పరామర్శ



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన వడ్ల నారాయణ,ఆచారి అనారోగ్యంతో బాధపడుతు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ వాకిట సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితులను పరామర్శించి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి మెరుగైన వైద్యం అందించి తోడ్పడాలని వైద్య అధికారులను కోరారు.వీరి వెంట నాయకులు రాములు గౌడ్, పరశురాం రెడ్డి, జయచందర్ బ్రహ్మయ్య చారి తదితరులు ఉన్నారు.

కేసులు చేదించడంలో సీఐ పాత్ర ఆమోఘం

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు., ఆత్మకూర్ అమరచింత పట్టణ కేంద్రాలలో ఇటీవల జరిగిన దొంగతనాలలో నిందితులను గుర్తించడంలో కేసులు చేదించడంలో సిఐ పాత్ర ఆమోగమని పలువురు ప్రముఖులు ప్రశంసించారు.అమరచింత పట్టణంలోని యూనియన్ బ్యాంకు దోపిడీ ప్రయత్నం దారులను పట్టుకోవడం, ఆత్మకూరు పట్టణంలో మహిళపై గల బంగారు ఆభరణాలు దోచుకున్న వారిని పట్టుకోవడం, ఆత్మకూరు పట్టణంలోని ఒక దేవాలయాలు గుడిగంటలను దోచుకుని వెళ్లే వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. మొదలగు కేసులను ఛేదించడంలో సిఐ పాత్ర ఆమోగమని పలువురు ప్రశంసించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నుంచి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు.

కుంగ్ - ఫూ కరాటే మాస్టర్ కు బెస్ట్ ట్రైనర్ అవార్డు

నవతెలంగాణ పెబ్బేరు



పెబ్బేరు కు చెందిన కుంగ్ - ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయ్ మంగళవారం బెస్ట్ ట్రైనర్ అవార్డు అందుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి టెన్త్ బెటాలియన్ లో 2024 బ్యాచ్ కి 9 నెలల కరాటే ట్రైనింగ్ ఇచ్చినందుకు అవార్డు మెమొంటో తో పాటు సర్టిఫికెట్ ను బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య చేతుల మీదుగా అందు కున్నారు. ట్రైనింగ్‌లో ఉన్న ట్రైనీ పోలీసులకు గెస్ట్ ఫ్యాకల్టీ గా 9 నెలలు యుద్ధ కళ నేర్పడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, అభినందించారని తెలిపారు

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలు వనపర్తి శాసన సభ్యులు తూడిమేఘా రెడ్డి ఆవిష్క రిం చారు పత్రికల వల్ల ప్రజలకు ప్రభుత్వానికి వారధిల పని చేస్తాయని ప్రజా సమస్యలను చూపడంలో ముందుం టుందని ప్రజలకు సంబం ధించిన అనేకమైనటువంటి విషయా లలో, సమస్యల పరిష్కార విషయాలలో ముందు ఉంటాయన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ సత్యం సాగర్, శరవంద మాజీ కౌన్సిలర్ ఎల్ఐసి కృష్ణ, లతీఫ్, ప్రకాష్, నవతెలంగాణ విలేకరి మైఖేల్, బాబు తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి / పెబ్బేరు

వివిధ స్థాయిల్లో అసంపూర్తిగా ఉన్న రెండు పడకల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కొత్తకోట మండలం పామాపురం గ్రామం, పెబ్బేరు మండలం పాతపల్లె గ్రామాల్లో గత ప్రభుత్వ హయంలో మంజూరు అయి అసంపూర్తిగా మిగిలిపోయిన రెండు పడకల ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం పరిశీలించారు. పామపురం గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం 56 రెండు పడకల ఇళ్ళు మంజూరు కాగా అవి పూర్తి అయి లబ్దిదారులకు కేటాయింపులు పూర్తి అయ్యాయి. ఇంకొందరికి అవసరమని గ్రామస్తులు పట్టుబట్టి ఎన్నికల ముందు మరో 25 ఇళ్ళు మంజూరు చేయించుకున్నారు. వాటిలో ప్రస్తుతం కొన్ని రూఫ్ లెవల్, బెస్మెట్ లెవల్, కొన్ని ఫైనల్ స్టేజికి వచ్చాయని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య కలక్టర్ ను వివరించారు.అదేవిధంగా పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో 50 రెండు పడకల ఇళ్ళు మంజూరు కాగా అవి అన్ని రూఫ్ లెవల్ పూర్తి అయ్యాయి. గోడలు లేపడం, ప్లాస్టరింగ్ తదితర పనులు పెండింగ్ లో ఉన్నాయి. రెండు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించిన జిల్లా కలక్టర్ పని అయినంతవరకు యం.బి. తయారు చేసి ఇవ్వాలని కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఇళ్ళు నాణ్యతగా నిర్మించి ఉగాది లోపు పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టరు ను ఆదేశించారు.కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, ఎంపిఓ రోజా, కాంట్రాక్టరు షణ్ముఖి, తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో విద్యార్థులను భాగస్వాములు చేయాలి

- విద్యాశాఖ అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ వనపర్తి

జిల్లాలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అంశంపై విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈనెల 10వ తేదీన అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు చదువుతున్న విద్యార్థులకు రోడ్డు భద్రతపై పోస్టర్లను తయారు చేసే పోటీలను నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా జనవరి 21వ తేదీన ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, మెడికల్ కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై, ప్రయాణికుల సంరక్షణకు ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది అనే విషయమై సలహాలు ఇచ్చే కార్యక్రమాన్ని(ఐడియాతన్) ఏర్పాటు చేయాలని చెప్పారు. బెస్ట్ ఐడియాస్ ఇచ్చిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున అభినందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇక జనవరి 24వ తేదీన అన్ని విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు చదువుతున్న విద్యార్థులకు రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. ఆ తర్వాత ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందినీ దేవి, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, ఐటిఐ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ- వనపర్తి

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ప్రాణాలు రక్షించుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడిపే వారిని, సీట్ బెల్ట్ తో కార్ నడుపుతున్న వారిని జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, పోలీస్ సిబ్బందితో కలిసి వాహనదారులకు పువ్వులు ఇస్తూ అభినందించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాన్ని రక్షించేందుకు రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరైతే నిబంధనలు పాటించడం లేదో అలాంటి వారిని జరిమానాలు విధించాలని రోడ్డు రవాణా అధికారిని ఆదేశించారు. జిల్లాలోని వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అడ్డం దిడ్డంగా, అధిక వేగంతో నడపకుండ రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి మానస, డి.పి.ఆర్. ఒ సీతారాం, సబ్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను విజయవంతం చేయాలి

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- విజయం సాధించిన వారికి అభినందనలు



నవతెలంగాణ- వనపర్తి

నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీర దారుడ్యంతోపాటు, మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం మైదానంలో జన మైత్రి, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ అధికారుల జట్టు, మీడియా ప్రతినిధుల జట్లు తలపడ్డాయి. రసవత్తరంగా సాగిన ఈ పోరులో ఏడు పరుగులు తేడాతో మీడియా జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు జీపు ప్రారంభం

అనంతరం జిల్లాలో రోడ్డు భద్రత కోసం, ట్రాఫిక్ నియంత్రణకై పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన జీపును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం

- పవన్ జాబ్ కోసం శ్రమపడ్డ శరత్ రెడ్డి
- ఆర్డర్ కాపీని అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



నవతెలంగాణ -మదనాపురం

అందరి ముందు ఇచ్చిన మాటను నెల రోజుల్లోనే నిలబెట్టుకున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం గురుకుల పాఠశాలలో నవంబర్ నెలలో ఆత్మహత్య చేసుకున్న ప్రవీణ్ కుమార్ కుటుంబానికి అండగా నిలబడి ఆదుకుంటామని చెప్పిన మాటలను నేడు ఆ కుటుంబానికి ఉద్యోగం కల్పించి నిజం చేశామని జిఎంఆర్ వెల్లడించారు. మంగళవారం దమగ్నపురంలోని ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో ప్రవీణ్ కుమార్ సోదరుడు పవన్ కుమార్ కి గ్రామస్తుల సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు.ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ప్రవీణ్ కుమార్ కుటుంబానికి అండగా నిలబడేందుకు ప్రముఖ పారిశ్రామిక వేత్త,మాజీ ఎంపిటిసి కొన్నూర్ శరత్ రెడ్డి ఎంతో శ్రమపడ్డారని ,అందుకు వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో నియామక పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడమే సాక్ష్యమని గుర్తు చేశారు.అనంతరం పవన్ కుమార్ కి మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగ పత్రాన్ని అందించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్,నాయకులు కొన్నూర్ శరత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు,ఆత్మహత్య చేసుకున్న ప్రవీణ్ కుటుంబ సభ్యులు,ఉద్యోగం పొందిన పవన్ కుమార్ పాల్గొన్నారు.

పెద్ద జీతగాడిలా పని చేస్తా .. మెఘా మార్క్ చూపిస్తా

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ వనపర్తి



వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను పెద్ద జీతగాడిలా అహర్నిశలు పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో మెఘా మార్కును చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 473 మంది లబ్ధిదారులకు రూ. 1,12,47,500 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను, 215 మంది లబ్ధిదారులకు 2,15,24,940 విలువైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల విలువైన ఆరోగ్య శ్రీ పథకం, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, 500 కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రెండు లక్షల రైతు రుణమాఫీ లాంటి పథకాలు ఏ పార్టీ అమలు చేసిందని ప్రశ్నించారు. మరి కొద్ది రోజుల్లోనే వ్యవసాయోగ్యమైన సాగుభూమికి ప్రతి ఎకరాకు, భూమి లేని నిరుపేదలకు సైతం ఎకరాకు రూ 12000 చొప్పున అందజేయను ఉన్నామని ఆయన చెప్పారు. మహిళలను మహారాణులను చేసేందుకు ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సుల కొనుగోల్లలోను విద్యార్థులకు బట్టలు కుట్టడంలోనూ వంట చేసే కార్యక్రమాలను మహి ళలను భాగస్వామ్యం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 673 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సొంత భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని వాటన్నింటికీ సొంతభవనాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి పట్టణం, మండలాల వారీగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మహిళలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

9న రైతుల డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్



నవతెలంగాణ- వనపర్తి

జనవరి 9వ తేదీన చేపట్టనున్న రైతుల డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి లో రైతు సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పంటలకి ఎంఎస్పి చట్టం చేయాలన్నారు. రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను ఆదుకోవాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి 15వేలు ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. భూ నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. భూభారతి చట్టం త్వరగా అమలు చేసి భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. జనవరి 9న రైతుల డిమాండ్స్ ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, రైతు సంఘం నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల వనరుల కార్యాలయం దగ్గర యూటీఎఫ్ 2025 క్యాలెండర్ ,డైరీలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య ఎంఈఓ నరసింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ పి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మిగిలి పోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు ,ఉపాధ్యాయులకు రావాల్సిన 4 పెండింగ్ డీఏలను, పీఆర్సీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బక్కన్న, శ్రీనివాసులు, మండల అధ్యక్ష కార్యదర్శులు బడికిల రామచంద్రయ్య, పి స్వామి, సీనియర్ నాయకులు జితేందర్ గౌడ్, కృష్ణయ్య ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం సాయి లత ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం శ్రీలత, కవిత, దేవేందర్ సురేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సర్వీస్ పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ వీపనగండ్ల

మండల కేంద్రంలోని కాంప్లెక్స్ సమావేశంలో 2024 డీఎస్సీ సెలెక్ట్ అయిన నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు టీఎస్ పిఆర్టియు ఆధ్వర్యంలో ఉచిత సర్వీస్ పుస్తకాలను ఎంఈఓ నరసింహ, పిఆర్టియు మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పెబ్బేరు మండల నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలం నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నికలు మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డులో నిర్వహించారు,ఈ ఎన్నికల్లో మండల సంఘం అధ్యక్షులుగా నారదాసు బాలకృష్ణ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సదుర్ల సురేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో వరదరాజుపై 11 ఓట్ల మెజారిటీతో నారాయణ దాసు బాలకృష్ణ అధ్యక్షులుగా గెలుపొందారు, ప్రధాన కార్యదర్శిగా 38 ఓట్ల మెజారిటీతోసదుర్ల సురేష్ గెలుపొందారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదుర్ల నాగరాజు మాదాపురం కృష్ణయ్య సదుర్ల శంకర్ సదుర్ల శాంతయ్య, పరమేష్ నాయి చంద్రశేఖర్ సోదరుల వెంకటేష్ పెబ్బేరు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాల సందర్శన



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని బాలికల కస్తూర్బా పాఠశాలను మంగళవారం రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ సందర్శించారు. పాఠశాలలో వివిధ సమస్యలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ముందుగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన భోజన సదుపాయాలను పరిశీలించి,పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో రోటరీ క్లబ్ వాళ్ళు ముందుకొస్తున్నారని వాటితోపాటు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సువర్ణ రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు సాయి చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కల్వకుర్తి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేరు పెట్టడంతోపాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరును పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరాకు రూ.15వేలివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు

నవతెలంగాణ-కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎకరాకు రూ.15వేల రైతు భరోసా నిధులు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలలో భాగంగా రైతులకు రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎకరాకు రూ.12వేలు ఇస్తామని



కల్వకుర్తిలో..

చెప్పడం చూస్తే ఒక రకంగా రైతులను మోసం చేసినట్లేనని అన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, రైతులందరికీ రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎక్కడ కూడా రెండు లక్షల వరకు ఉన్న రైతులకు ఎవరికి రుణ మాఫీ కాలేదని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవో శ్రీనివాస్‌కు రెండు లక్షల వరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చారు. లేదంటే రాబోయే రోజుల్లో రైతుల తరఫున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, సి.ఆంజనేయులు, జిల్లా నాయకులు పరశురాములు, బాల్‌రెడ్డి, కిషోర్, బాలస్వామి, జమాలుద్దీన్, రామకృష్ణ, అశోక్, చెన్నయ్య, భీమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని, ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ



నాగర్‌కర్నూల్‌లో..

కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, మండల కమిటీ సభ్యులు సురేష్, నాగరాజు గౌడు, నాయకులు మల్లికార్జున, వెంకటయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రైతు రుణమాఫీ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పి.రవి, కాకం వెంకటయ్య, యాలాల రవి, వెంకటమ్మ, శివశంకర, వరప్రసాద్ పాల్గొన్నారు.

చెంచుపెంటలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చెంచుపెంటలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, చెంచుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక, విద్యా స్వావలంబనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ రాజభవన్ నుంచి గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్‌కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నల్లమల ప్రాంత చెంచు పెంటల్లో నివసించే చెంచుల జీవన స్థితిగతులు, ఆర్థిక జీవన విధానంలో సమూల మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న చెంచుపెంట గ్రామాల చెంచు ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో



అవసరమైన వనరులను సమకూరుస్తూ ఆర్థికంగా, విద్యాపరంగా వారి కుటుంబాలను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 2022లో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ మండలంలోని అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీ పరిధిలో గల ఎనిమిది చెంచుపెంటలు రాంపూర్ పెంట, అప్పాపూర్ పెంట, బౌరాపూర్, మల్లాయపల్లి, పుల్లయ్యపల్లి, మేడిమల్కల, సంగిడి, గుండాల పెంటలను గవర్నర్ దత్తత తీసుకోవడం జరిగిందని, ఈ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు, తాగు నీటి సమస్యల పరిష్కారానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. చెంచు పెంటలలోని బాల బాలికల కొరకు అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులతో పాటు పాఠశాలల అభివృద్ధి చేపట్టామని విద్యా ప్రాధాన్యత దృష్ట్యా మొబైల్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. చెంచు ప్రజల వ్యవసాయ అవసరాల కోసం రోడ్డు మార్గాలను అభివృద్ధి చేశామని, చెక్ డ్యామ్ నిర్మాణాల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు, రాంపూర్ పెంటలో బావి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.ఆర్థిక అభివృద్ధి కోసం పశుసంపద, పెరటి కోళ్లపెంపకం, అడవి ఉత్పత్తులైనా, తేనె ఔషధ మొక్కలు, తదితర వాటి కొరకు కిరాణా కొట్ల నిర్వహణ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా చెంచు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చెంచు ప్రజల సంక్షేమానికి దోహదపడతాయని, మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా..!

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- రోడ్ల అభివృద్ధికి రూ.91.50 కోట్లు మంజూరు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గ రైతాంగానికి మహర్దశ రానుందని, సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకులు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరుతో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులను పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా కల్వకుర్తి, వెల్దండ, మాడుగుల మండల అసంపూర్తిగానే నీళ్లు వచ్చాయని పాలమూరు-రంగారెడ్డి ద్వారా పూర్తిస్థాయిలో నియోజకవర్గానికి సాగునీరు అందుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్వపు పాలమూరు జిల్లా వాసి కాబట్టే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించిన కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకానికి పెట్టడం ఈ ప్రాంతానికి గర్వ కారణమని ఎమ్మెల్యే అన్నారు.

- కేఎల్ఐ కాల్వ అసంపూర్తి పనులు పూర్తి చేస్తాం..

కల్వకుర్తి ఎత్తిపోతల కాలువ పనులను గత పాలకులు అసంపూర్తిగా వదిలేసారని ఎమ్మెల్యే అన్నారు. కాల్వలో వరదలు పెరిగినప్పుడు ఎక్కడికక్కడే కాలువలకు గండ్లు పడుతున్నాయని గేట్ వాల్స్ సరిగ్గా లేవని రానున్న సీజన్ నాటికి మరమ్మత్తులను చేసి రైతులకు సమస్యలు రానివ్వకుండా చూస్తానన్నారు.

- రోడ్ల అభివృద్ధికి రూ.91.50 కోట్లు మంజూరు..

నియోజకవర్గంలోని వెల్దండ, కల్వకుర్తి, చారకొండ గ్రామాలలో రోడ్ల అభి



వృద్ధికి 91.50 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెల్దండ నుంచి రాచూర్ వరకు ఆరున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5.20 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాచూర్ తండా, తిమ్మినేనిపల్లి వరకు 95 లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. బైరాపూర్ రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల 80 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెల్దండ నుంచి కుప్పగండ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వెల్దండ నుంచి జూపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 10 కోట్ల 80 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. బైరాపూర్ నుంచి గోకారం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 80 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. జెపి నగర్ నుంచి పోల్కంపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల 60 లక్షలు మంజూ రైనట్లు చెప్పారు. చంద్రాయన్‌పల్లి నుంచి చారగొండ వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఎంగం పల్లి నుంచి జిల్లెల్ల వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లు మంజూరైనట్లు చెప్పారు. జీడిపల్లి నుంచి ఎల్లికట్ట వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 88 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. వాటితోపాటు వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌక ర్యం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయ కులు కేశవ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, భట్టు కిషన్‌రెడ్డి, భూపతిరెడ్డి, మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి ఉన్నారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కారించాలి

- ఆల్ అమాలిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి, పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆల్ అమాలిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె 7వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర



సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు బురాన్, కురుమయ్య, గోపాల్, స్వామి, మైబూస్, మహేష్, సుధాకర్, లక్ష్మణ్, జయ లింగం, రమేష్, బలరాం, మల్లేష్ శ్రీను పాల్గొన్నారు.

బిజినేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి,పెంచిన రేట్లను అమలు



చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజినపల్లి స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో శివ, మల్లేష్, మహేష్, శైలమ్మ, శ్రీశైలం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్



నవతెలంగాణ-అచ్చంపేట

పోలీసుల అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని, సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. మంగళవారం సమ్మెను పోలీసులు విచ్చిన్నం చేసి అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఈ సమ్మెను జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపి అరెస్టు చేయించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పెద్ద జంగయ్య, చంద్రయ్య రేనయ్య, తిరుపతయ్య, బాలస్వామి, సైదులు, బక్కయ్య, నారయ్య, ఎస్.జంగయ్య,రాము ఉన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులను పోలీసులు బలవంతంగా ఫారెస్ట్ చేయడం సరైనది కాదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పర్వతాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, నాయకులు కిషోర్, కేవీపీఎస్ నాయకులు చంద్రయ్య, సివిల్ సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య, నాయకులు జంగయ్య, కృష్ణ, నరేష్, వీరయ్య, పర్వతాలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్రం నుంచి రాచూరు వరకు ఆరున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హరికిషన్, పడకంటి వెంకటేష్, చంద్రశేఖర్, సతీష్, తదితరులున్నారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడలేని విధంగా రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.

పాలమూరు యూనివర్సిటీలో.. లా, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పీజీ సెంటర్‌లో విద్యార్థుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ ఆధ్వర్యంలో లా, ఇంజనీరింగ్ కళాశాల విజయోత్సవ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు చేసిన పోరాటాల కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో లా, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బి.దాస్, డి.శేఖర్, రమేష్ మాదిగ, భరత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతి ఏర్పాటు



బిజినేపల్లి : మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఎన్నారై తిప్పిరెడ్డి రామచంద్ర రెడ్డి సహకారంతో బిజినపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకత తరగతులు ఏర్పాటు చేయడం జరిగి నది. ప్రత్యేక తరగతుల పర్యవేక్షణ కొరకై రామచంద్ర రెడ్డి స్పాన్సర్‌షిప్‌తో ప్రత్యేక వాలంటీర్లను గ్రామీణ ప్రాంత విద్యార్థులక కొరకు నియమించడం జరిగింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి కలుగజేయడంలో భాగంగా ఐదు నెల ల పాటు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించడం, గత సంవత్సరం కూడా బిజినపల్లి అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వీరి సహకారంతో స్టడీ అవర్స్ నిర్వహించడమైనది. స్టడీ అవర్స్ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులలో చదివే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని ఈ సమీక్షకై విచ్చేసిన ఎన్నారై ప్రతినిధులు సంగారెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, విద్యార్థుల ఆసక్తి పై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గబ్బి శేఖర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో నూత



నంగా సీసీ కెమెరాలు స్వంత ఖర్చులతో మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఏర్పాటు చేసిన సందర్భంగా కొల్లాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ, ఎక్సైజ్ శాఖ పురావస్తు శాఖ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు వివిధ గ్రామాలల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులను జూపల్లి రఘుపతిరావు, బాలస్వామి, గోపాల్ రావు వారందరినీ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, సీఐ కె.మహేష్ సమక్షంలో మంత్రి జూపల్లి శాలువతో సన్మానించి అభినందించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్ నియోజకవర్గం శాంతి భద్రతలు కంట్రోల్లో ఉండేలా ప్రతి గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల మన్నలు పొందాలని, అలాగే శాంతిభద్రతలు భంగం కాకుండా ఉండేలా ప్రతిఒక్క నాయకుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వారందరిని అభినందించారు.

నల్ల బెల్లం పట్టివేత

- 630 కేజీల బెల్లం, కారు స్వాధీనం
- ఒక వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-అచ్చంపేట

నాటుసారా తయారీ కోసం హైదరాబాద్ నుంచి అక్రమంగా తరలిస్తున్న విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు నిఘా పెట్టి పట్టుకున్నారు. అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సూర కృష్ణ బృందం కలిసి అచ్చంపేట్ హాజీపూర్ ప్రాంతంలో



మంగళవారం మాటు వేసి కారును పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పునుంతల మండలం దేవదారుకుంటకు చెందిన ఒక వ్యక్తి కారులో 630 కేజీల బెల్లం, ఇతర మత్తు పదార్థం తరలిస్తున్నారు. కారులో తనిఖీ నిర్వహించగా బెల్లం సంచులు కనిపించాయి. ఒక్కొక్క బెల్లం బ్యాగులో 30 కేజీల బెల్లం ఉంటుంది. మొత్తంగా 680 కేజీల బెల్లం, బెల్లంతోపాటు 50 కేజీల అలం, 10లీటర్ల నాటుసారా లభించింది. శివ అనే వ్యక్తి తన మారుతి 800 అనే కారులో బెల్లం, అలంను తీసుకెళ్తున్నట్లు అంగీకరించాడు. పట్టుకున్న బెల్లం, అలం, కారుతో కలిపి రూ.1.38 విలువ ఉంటుందాని అంచనావేశారు. బెల్లం, కారును పట్టుకున్న టీమ్‌లో ఎస్‌హెచ్ఓతోపాటు ఎస్సై సతీష్, కానిస్టేబుళ్ల అంజనేయులు, బాలయ్య, నవీన్, బందీలాల్‌లు ఉన్నారు. బెల్లం కారును పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్ డి.గాయత్రీ అభినందించారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రోడ్డుపై బైఠాయించి మండల రైతులు, నాయకుల నిరసన

నవతెలంగాణ-తిమ్మాజిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేసిందని మండల కేంద్రానికి చెందిన రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి, ఇప్పుడు సంవత్సరానికి రూ.12 వేలు మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ హామీలు ఏమైనవి అని ప్రశ్నించారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టీకరణ ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పదివేలు ఇస్తే బిచ్చమ



న్నారు. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి? నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి ముష్టి వేస్తున్నవా? తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తనని వరంగల్ సభలో రాహుల్‌గాంధీ అన్నరు. మరిప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్ గాంధీ ఎకడున్నరు. రాహుల్‌కు వచ్చే దమ్ముందా వరంగల్‌కు వస్తరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ ఏపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, హుస్సేని, మోహనచారి, తారసింగ్, వెంకటేష్, కిల్ల మల్లయ్య, ప్రశాంత్, శివ పాల్గొన్నారు.

వాలీబాల్ ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలు

నవతెలంగాణ-వంగూరు

సంక్రాంతి పండగ సందర్భంగా వంగూరు మండల కేంద్రంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ పోటీలలో ఆసక్తి ఉన్న యువకులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించాలని తెలిపారు. ఆటకు సంబంధించిన వాలీబాల్ నెట్ ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి రూ.20వేలు ద్వితీయ బహుమతి రూ.10వేలు దాత క్యామ మల్లయ్య పన్సర్ చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు 9553352535 నంబర్‌కు ఫోన్ చేసి అమౌంట్ ఫోన్ పే చేయగలరు. ఒక టీం లో ఆడిన వారు వేరొక టీంలో ఆడకూడదని ఎంపైర్ ది తుది నిర్ణయం, డ్రా చివరి తేదీ 10తారీకు అని తెలిపారు.



సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి.. జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం

- విశ్రాంత డీఈఓ డాక్టర్ ఎస్.విజయ్ కుమార్



నవతెలంగాణ-తెలకపల్లి

సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందామని జిల్లా విశ్రాంత విద్యాధికారి డాక్టర్ శివార్చన విజయ్ కుమార్ అన్నారు. సత్యశోధన పాదయాత్రలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చేరుకున్న వారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం, మత్తుమందు వాడకాలను నివారించాలని, స్వదేశీ వైద్యాన్ని ఆదరించి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి ప్రకృతి పర్యావరణం జీవ వైవిధ్యాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం ఆయనను పాఠశాల ప్రిన్సిపాల్స్ కే.కార్తీక్ కుమార్, బాలు, పాష ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీటీఏ జిల్లా అధ్యక్షులు సి.బచ్చన్న, మండల అధ్యక్షులు కే.ఆనంద్, మల్లేష్ బాబు, శివశంకర్, పాఠ శాల ఉపాధ్యాయులు రాజీవ్ మాత్యూ, పాష, స్మిత, సమీనా, భాస్కర్ విద్యార్థులున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ల్యాబ్ తనిఖీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

టీబీ ముక్తభారత్ అభియాన్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన టీబీ వ్యాధిగ్రస్తులకు క్షత చికిత్స చేసి టీబీ వ్యాధిగ్రస్తులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి రెఫరండం చేయడం జరిగిందని హెచ్ఎంఓ టీబీ కన్సలేటర్ డాక్టర్ బ్లాఫస్, జిల్లా టీబీ అధికారి డాక్టర్ రాజశేఖర్ మంగళవారం తెలిపారు. అనంతరం వారు టీబీ ల్యాబ్‌ను తనకి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మీనా జుద్దిన్, ఎస్టీఎస్ ముక్తార్, ఎంఎల్ హెచ్ స్వప్న, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనరసింహ గౌడ్, ఫార్మాసిస్టు సంపత్ కుమార్, వైద్య సిబ్బంది దేవమ్మ ఏఎన్ఎం వినోద, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



- ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 15వ జాతీయ ఓటర్ దినోత్సవంపై మంగళవారం ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పండుగ వాతావరణంలా కార్యక్రమం చేపట్టాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. 40 పోలింగ్ స్టేషన్లో 40 మంది బీఎల్వోలు ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలన్నారు. మండల స్థాయి జిల్లా స్థాయిలో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ ఉంటుందని తెలిపారు. ఎపిక్ కార్డు పంపిణీ, పోస్టర్ బ్యానర్లు ఏర్పాటు చేయడం గ్రామ పంచాయతీలలో టామ్ టామ్ వేయించి ఓటర్స్ డే గురించి తెలుపాలని సూచించారు. పాఠశాల, కళాశాల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించాలని అన్నారు. రంగోలి ర్యాలీలు నిర్వహించి వ్యాసరచన పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డీఈవో, డీఐఈఓ, డీపీఆర్ఓ, డిప్యూటీ సీఈవో, ప్రిన్సిపాల్స్, తహసీల్దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు .. ఆశా కార్యకర్తల నిరసన



నవ తెలంగాణ - నారాయణపేట

ఈ నెల10న ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ఆశా కార్యకర్తల నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నారాయణపేట పట్టణ పీపీ యూనిట్ అధికారికి, కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ ప్రతిభకు మంగళ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, నాయకురాలు రాధిక ,బాలనర్సమ్మ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఫిబ్రవరి మాసంలో జరిగే బడ్జెట్ సమా వేశాలలోనే కనీస వేతనం రూ.18 వేలు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ జనవరి 10న రాష్ట్రవ్యాప్తంగా 119 మంది ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ఆశా కార్య కర్తల నిరసనలకు తెలంగాణ ఆశా కార్యకర్తల యూని యన్ (సీఐటీయూ)పిలుపునిచ్చిందని, అందులో భాగంగా నారాయణపేట నియోజకవర్గం కేంద్రా లలోని ఎమ్మెల్యే ఇంటి దగ్గర జరిగే నిరసన కార్యక్ర మానికి కోటకొండ ఆశా కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆశాయూనియన్ నాయకులు అంజమ్మ, మంజుల, మహేశ్వరి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - నారాయణపేట

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) 2025 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, గత రెండు దశాబ్దాల నుంచి నాణ్యమైన విద్య కోసం, శాస్త్రీయమైన విద్య కోసం, అందరికీ సమాన విద్య అందుబాటులో ఉండే కామన్ స్కూల్ విద్యా విదానం కోసం ఉద్యమిస్తూనే ఉందని, సామాజిక బాధ్యతతో వృత్తి నిబద్ధతతో, ఉపాధ్యాయుల హక్కుల కోసం పాలక వర్గాలని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంది. నూతన జాతీయ విద్యావిధానం వంటి తిరోగమన విధానాలని వ్యతి రేకిస్తూనే ఉంది. అంతేకాకుండా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం, పాఠ్య పుస్తకాలు సమయానికి అందించడం కోసం, యూనిఫామ్స్ సత్వర కాలంలో విద్యార్థులకు అందించడం కోసం, కార్పొరేట్ విద్యను రద్దు చేయడం కోసం, తన గొంతును వివిధ సందర్భాల్లో వినిపిస్తూనే ఉందన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన డీ.ఏ,పీఆర్సీ వంటి విషయాల్లో డీటీఎఫ్ పోరాడుతున్నదని అన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు మాత్రమే కాకుండా ప్రజాస్వామిక ఆకాంక్షలున్న ప్రతీ ఉద్యమంలోనూ డీటీఎఫ్ భాగస్వామ్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖాధికారులు ఏఎంఓ విద్యా సాగర్, రాజేందర్, యాదయ్య శెట్టి, సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి , సంఘ బాధ్యులు జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ఉపాధ్యక్షులు పరంధాములు, సహాయ కార్యదర్శి స్పందన, మక్తల్ మండల బాధ్యురాలు పరంజ్యోతి, మౌనిక పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి



నవతెలంగాణ - నారాయణపేట

మహిళ, శిశు, వికలాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జయ మాట్లాడుతూ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అంధులకు అందించిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా అంధుల కొరకు లిపిని కనుగొని అందులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన ఘనతను గుర్తించడానికి బ్రెయిలీ 216 పుట్టినరోజు సందర్భంగా అంధులంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని వివరించారు. బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అందులో ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడినారని, ,ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులలో స్థిరపడడం జరిగిందని అన్నారు. అంతకుముందు కేక్‌కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. కొత్తగా ఉద్యోగాలు సాధించిన అంధులకు శాలువాతో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయ సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ క్షేత్ర స్థాయి అధికారి యు.సాయి జిల్లాలోని అంధులు జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- ఎంపీడీవో ధనుంజయగౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు మెనూ ప్రకారం.. మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంపీడీఓ ధనుంజయగౌడ్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంను ఆయన సందర్శించారు. వసతి గృహంలో వంట సామాగ్రి బియ్యాన్ని కూరగాయలను పరిశీలించారు. హాస్టల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.. తదితర అంశాలపై వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డర్ జగదీశ్వర్ రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - క్రిష్ణా

మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు తంగిడి నాగరాజును కర్ణాటక రాష్ట్ర కురువ సంఘ నాయకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు, మంగళవారం మండల కేంద్రంలో కర్ణాటక రాష్ట్ర యాదగిరి జిల్లా కురువ సంఘ జిల్లా అధ్యక్షులు ఐకూర్ మల్లన్న, నాయకులు మక్తల్ మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన తంగిడి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం మండల నాయకులు కర్ణాటక కురువ సంఘ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరిలింగా, హెచ్ఎం రేవన్న, కడలి మల్లప్ప, కురువ సంఘం మండల అధ్యక్షులు మహాలింగప్ప, తాలూకా ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల నెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరగా టీజీ ఐ పాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సమావేశపు ఎజెండా లోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జీఎం మహేశ్వర్ కలెక్టర్‌కు వివరించారు. టీజీ ఐ పాస్ కింద గత నవంబరు 7 వ తేదీ నుంచి ఈ నెల 6 వరకు పరిశ్రమలకై 14 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 9 అనుమతులు మంజూరయ్యాయని, 2 ప్రాసెస్ లో ఉన్నాయనీ, ఒకటి తిరస్కరించబడిందని, మిగతా 2 అభ్యంతరాలు ఉన్నాయని జీ.ఎం.తెలిపారు. టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లకు చెందిన 17 దరఖాస్తు దారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఐపీవో నర్సింగ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అబ్దుల్ ఖలీల్, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ రామ్ జీ, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్య కుమార్, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, మైనింగ్ శాఖ ప్రతాప్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి తాజుద్దీన్, కార్మిక శాఖ అధికారి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయండి..

డిస్టిక్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో డిస్ట్రిక్ట్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ సిక్తా పట్నాయక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ప్రిన్సిపల్ ప్రైవేట్ సెక్రటరీ కేవీఎస్ శైలజ, లాజిస్టిక్ ఇండస్ట్రీస్ కామర్స్ రీజినల్ డైరెక్టర్ అపర్ణ, డిప్యూటీ డైరెక్టర్ సుదీప్ పౌల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్ పోర్ట్ ఆర్గనైజర్ కులకర్ణి, నాబార్డ్ అధికారి షణ్ముఖ చారి తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నారాయణపేట జిల్లా నుంచి విదేశాలకు ఎక్స్ పోర్ట్ చేసే వివిధ ఉత్పత్తుల గురించి చర్చించారు. జిల్లాలో ప్రధానంగా వరి ధాన్యం, పత్తి, హ్యాండ్లూమ్ (కాటన్ సిల్క్, జరీ) ఎక్స్ పోర్ట్ చేసేందుకు నిర్ణయించారు. అందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖఅధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో వంద ఎకరాలలో మునగ ఆకు కూడా సాగు చేస్తున్నారని, దాని పొడిని కూడా ఎక్స్ పోర్ట్ చేసే అవకాశం ఉంటే పరిశీలించాలని కోరారు. ఒక్కో జిల్లా నుంచి ఒక్కో ఉత్పత్తిని ఎక్స్ పోర్ట్ చేసే అవకాశం ఉందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మహేశ్వర్ తెలిపారు. జిల్లాలో శీతా ఫలాల ప్రాసెసింగ్ కూడా జరుగుతుందని ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలనీ నాబార్డు అధికారి షణ్ముఖ చారి వీసీ ద్వారా కలెక్టర్‌ను కోరారు. డిస్టిక్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్ కమిటీ జిల్లాలోని ప్రధానఉత్పత్తుల గురించి పరిశీలించి వెనుకబడిన ఈ జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. వీసీలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహేశ్వర్, పీ.ఐ.ఓ నర్సింగ్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, చేనేత జౌళి శాఖ అధికారి బాబు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మాట ఇచ్చి తప్పడం తగదు

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ - మక్తల్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు రూ. 15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రూ.12వేలు ఇస్తామని అనడం తగదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేస్తుందని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి ఓట్లు వేపించుకొని నేడు రైతులని మోసం చేస్తున్న సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉందో నేడు మళ్ళీ రాష్ట్రంలో ఎరువుల కొరత తీసుకువచ్చినట్లు ఆరోపించారు. ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పదిహేను వేలు ఎప్పటి నుం ఇస్తారో తెలంగాణా ప్రజానీకానికి సమాధానం చెప్పాలని అన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రజల సాక్షిగా మాట ఇచ్చి నేడు మాట తప్పడాన్ని ఏం అనాలో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఒడ్డెక్కెదాకా ఓడ మ ల్లనా., ఒడ్డెక్కినాక బోడ మల్లనా అనే సామెత కాం గ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు పి నరసింహ గౌడ్ , రాజేష్ గౌడ్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా , ఆర్ ఆసిరెడ్డి , మండల అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు జుట్లచిన్న హనుమంతు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు జగ్గలి రాములు , మొగిలప్ప , అన్వర్, హుస్సేన్ , మాజీ సర్పంచ్‌లు కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి , ప్రతాపరెడ్డి , నరసింహ యాదవ్ , శేఖర్ రెడ్డి , బెల్లం శ్రీనివాసులు , మాజీ ఎంపీటీసీ ఆరేపుల ఆసిరెడ్డి , బీఆర్ఎస్ నాయకులు చందాపురం , అశోక్ కుమార్ గౌడ్ , జుట్ల శంకర్ , గవినోల నరసింహారెడ్డి , నారాయణరెడ్డి , సత్యనారాయణ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , పూజారి కురుమయ్య, బోయ తిరుపతయ్య , శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్ , జుట్ల సాగర్ , శివారెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి , వన్నెకారి రాజు , సాధిక్ ,సోం భుపాల్ గౌడ్ , ఉజ్జలి రవి తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయ మార్కెట్‌కు.. పూర్వ వైభవం తీసుకురావాలి'



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచనలు, సలహాలు తీసుకొని మక్తల్ వ్యవసాయ మార్కెట్ పూర్వ వైభవం తీసుకురావాలని, కర్ణాటక ఇతర ప్రాంతాలకు ధాన్యాన్ని తీసుక వెళ్లకుండా మక్తల్ మార్కెట్‌లోనే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో క్రయ విక్రయాలు జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని గవినోళ్ల బాలకృష్ణ రెడ్డి సూచించారు. మంగళవారం మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి,వైస్ చైర్మన్ గణేష్ కుమార్ డైరెక్టర్స్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాధాలక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ గణేష్ ,డైరెక్టర్స్ ,శ్రీనివాస్ ,రంజిత్ రెడ్డి లివిష్ణు వర్ధన్ రెడ్డి,శాలం,ఫయాజ్ , బాలప్ప,నాగరాజు,మహేష్ ,జనార్ధన్ గుప్తా నాగప్ప, కటం సుధీర్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవ తెలంగాణ - మరికల్

బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మరికల్ మండల కేంద్రంలో మంగళవారం మరికల్ తహసీల్దార్ జమీల్ కు వినతిపత్రం సమర్పించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జీ. ఆనంద్ గౌడ్ ఆదేశాల మేరకు మండల కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శించి మరికల్ మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కెంచె శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ , ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు శెట్టి మహేందర్ , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్ , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ ,ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కర్లీ నిఖిల్, వెంకటేష్, రమేష్, రాజేష్, మల్లేష్, వెంకటేష్, నగేష్ రాఘవేంద్ర నరేష్ ఆనంద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ డేను జయప్రదం చేయండి

- అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని జనవరి 9న (గురువారం) ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్)జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జనవరి 9న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దారిద్రం, పేదరికం పెరిగి పోతుందని ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడి గ్రామీణ ప్రాంతంలో జీవిస్తున్న చిన్న సన్నకారు రైతుల దుస్థితి దీనంగా మారిందని అన్నారు. చిన్న సన్నకారు రైతులు వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టి రేయింబవళ్లు కష్టపడి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పండించిన పంటను మార్కెట్ కు తీసుకుపోతే గిట్టుబాటు ధర లేక వారి శ్రమను దళారులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. వ్యవసాయంలో వచ్చే సంక్షోభాల వల్ల వ్యవసాయాన్ని వదిలి బ్రతుకు తెరువుకై పట్టణాలకు వలస వెళ్తున్నారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర నిర్ణయించాలన్నారు. వాటి అమలుకు గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు. అటవీ హక్కుల చట్టం 2006 ను సమగ్రంగా అమలు చేయాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా ప్రాజెక్టులకు, రోడ్లకు, ఇతర పారిశ్రామిక అవసరాల రీత్యా సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ మిగిలిపోయిన 16 లక్షల మందికి మాఫీ చేయాలని, రైతు భరోసాను 12 వేలు కాకుండా రూ. 15 వేలు రెండు పంటలకు రైతు ఖాతాలలో జమ చేయాలన్నారు. కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకం టెండర్స్ ప్రక్రియను పూర్తి చేసి త్వరితగతిన ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. డిమాండ్ల సాధనకు ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జనవరి 9న జిల్లా కేంద్రంలో జరుగు ర్యాలీ ధర్నాను జయప్రదం చేసేందుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు భగవంతు, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సింలు,నారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ - క్రిష్ణా

ఇండియా రైతు డిమాండ్ డే ను జయప్రదం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు డీ. ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళ వారం మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామంలో రైతు సంఘం నాయకులు కే లక్ష్మణ్ అధ్యక్షతన వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు జనవరి 9న జరిగే డిమాండ్ డే ను రైతులంతా ఐక్యంగా పోరాడే సందర్భం వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చారని, రైతు సంఘాల డిమాండ్ అయినటువంటి మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేస్తామని, ఉద్యమ సందర్భంగా రైతులపై పెట్టిన కేసును రద్దు చేస్తామని రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు రూ.15 వేల చొప్పున రైతు ఖాతాలో జమ చేయలేని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఏ అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు నూకలి తిప్పయ్య, కాసుల బసవరాజ్, తాయప్ప, శివప్ప, మైబు, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.



క్షేత్రసహాకున్ని విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామ క్షేత్ర సహాయకుడు వెంకటేష్‌ను విధిలోకి తీసుకో వా లని క్షేత్ర సహాయకుల యూని యన్ (సీఐటీ యూ) జిల్లా నా యకులు కృష్ణ, రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా డీ ఆర్ డీ ఏ పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవ త్సరం ఆగష్టు నుంచి మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకున్ని విధులకు హాజరు కాకూడదని ఇచ్చిన ఉత్తర్వులు విరమించి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకున్ని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.



ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని.. విద్యుత్ డీఈకి వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఓబ్లాపూర్ గ్రామానికి విద్యుత్ ప్రత్యేక లైన్ ఇవ్వాలని కోరుతూ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలోవిద్యుత్ శాఖ డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అంజప్ప , గోవింద్ , శంకరప్ప, ఆశి రెడ్డి , శివశంకర్ , అజిత్ కుమార్ , మహేష్ , నరసింహ మాట్లాడుతూ మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామంలో రైతులు విద్యుత్ సరఫరాకు సంబంధించి చాలా కాలంగా ఏర్పడిన సమస్యను విద్యుత్ శాఖ డీ ఈ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ బ్లాపూర్ గ్రామానికి అమీన్పూర్, సామనూరు గ్రామాలతో విద్యుత్ లైన్‌ను పంచుకోవడం వల్ల తరచూ అసౌకర్యాలు, అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఓబ్లాపూర్ గ్రామానికి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈ విషయాన్ని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యుత్ శాఖ అధికారులు తమ గ్రామ విద్యుత్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు .కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, అంజప్ప, ఆశిరెడ్డి, శివశంకర్, గ్రామస్తులు అజిత్ కుమార్, శంకరప్ప, గోవింద్, మహేష్, నర్సింహ పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

మంత్రి హామీ మేరకు..
సమ్మె విరమణ : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ మేరకు.. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తునట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి పేర్కొన్నారు . మంగళవారం సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫ రా శాఖలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల నూతన ఎగుమతి , దిగుమతి రేట్లకు సంబంధించిన జీవో విడుదల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గత ఏడు రోజులుగా కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టారన్నారు . మంగళవారం కార్మిక సంఘాల ప్రతినిధులతో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జరిపిన చర్చల సందర్భంగా రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రితో చర్చించి ఎగుమతి, దిగుమతి రేట్లకు సంబంధించిన జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, పండగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని మంత్రి చేసిన విన్నపం మేరకు.. సమ్మె విరమి స్తున్నట్లు తెలిపారు. సమ్మె దగ్గరకు వచ్చి మద్దతు తెలిపిన రేషన్ డీలర్ల అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం,అధికార యంత్రాంగం ఎన్ని ఇబ్బందులు గురిచేసినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొని చివరి వరకు సమ్మె చేసిన సివిల్ సప్లై హమాలీ కార్మికులకు సీఐటీయూ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ంగా అభినందించారు. భవిష్యత్‌లో సివిల్ సప్లై హమాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ , నరేష్ , చిన్న నంద కిషోర్ , టి ఆంజనేయులు, గోవిందు , మల్లన్న , హనిమి తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పులో..
యువత భాగస్వాములు కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజంలో నేటి యువత స్వయంగా ఎదగడంతో పాటు సామాజిక మార్పులో భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని హమాలీ కాలనీకి చెందిన టీ.పరశురాం ఆంగ్లంలో ఫ్లిప్డ్ ఇన్ స్ట్రక్షన్ అనే నూతన పద్ధతిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ విద్యార్థుల మౌఖిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై మౌలికమైన పరిశోధన చేపట్టినందుకు డాక్టరేట్ అందుకున్న సందర్భంగా మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన్ని సన్మానించారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు తరగతికి ముందు ఆన్‌లైన్ వేదికలపై పాఠ్య భాగాలను అధ్యయనం చేసి, తరగతి సమయాన్ని చర్చలు, మౌఖిక అభ్యాసం కోసం ఉపయోగించుకుంటారని, ఈ విధానం ఇంజినీరింగ్ విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలనుమెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తుందని పరిశోధనలో నిరూపించారని పేర్కొన్నారు. చదువుతోనే సమాజాన్ని మార్చగలమని పూలే అంబేద్కర్ వంటి మహనీయులు నిరూపించారని, విద్య ద్వారా జ్ఞానాన్ని ఆర్జించి సమాజ మార్పులో ఆ మహనీయులు కీలకపాత్ర పోషించారని అన్నారు. పరశురాం చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివారని, ప్రైవేటు విద్యా ద్వారా మాత్రమే ఉన్నత స్థానాలకు వెళతాం అనుకునే వారికి, అదొక అపోహ అనే విషయాన్ని పరశురాం నిరూపించారన్నారు. తల్లి దండ్రులు ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తమపిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివించాలని కోరారు. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ కష్టాలకు అధిగమించి ఆంగ్లంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన పరశురాంను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని సూచించారు. యువతీ , యువకులు చదువులో మాత్రమే కాకుండా సామాజిక మార్పు కోసం కృషి చేయాలని అన్నారు.కార్యక్ర మంలో పరశురాం మిత్రబృందం , ఉప్పేర్‌నరసింహ, రాజు, పరశురాం పాల్గొన్నారు.

కేటీఆర్‌ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే..

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మాజీ మంత్రి కేటీఆర్‌ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పల్లయ్య విలేకరుల సమావే శం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కక్షపూర్వకంగానే అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టాలని చూడడం సిగ్గుచేటని, ఇది రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందడం తప్పా మరొకటిలేదని, ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలను పెంచిన ఫార్ములా ఈ రేస్ పై రేవంత్ రెడ్డి సర్కారు అనాలోచితంగా నిర్ణయం తీసుకొని కేసు పెట్టడం అనేది దుర్మార్గమైన చర్య అని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ఈ-ఫార్ములా రేస్‌ను కారణంగా చేసుకొని కేటీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కారు కుట్రపూరితంగా కేసు పెట్టడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ కక్షలు పెంచుకోవడం సరైన చర్య కాదని, ఉద్యమంలో సుదీర్ఘంగా పాల్గొన్న కేటీఆర్ గతంలోనే ఎన్నో కేసులను ఎదుర్కొన్నాడని, బీఆర్ఎస్‌కి కేసులు, జైలు కొత్త కాదని, కేసీఆర్ నాయకత్వంలో అనేక కేసులను ఎదుర్కొన్న టీఆర్ఎస్‌కు తుఫెల్ కేసు ఒక లెక్కే కాదని, అక్రమంగా కేటీఆర్‌ని అరెస్టు చేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు, మాధవ్, పీజీ కళాశాల ప్రెసిడెంట్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పథకాలు రావడం అభినందనీయం : ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు పోలీస్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో పతకాలు రావడం అభినందనీయం అని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరంను పురష్కరిం చుకొని రాష్ట్ర వ్యాప్తం గా జనవరి 1 వ తేదీన ప్రకటించిన సేవ పతకాలకు జిల్లా నుంచి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్స్ నారాయణ, రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, పురెందర్, వెంకటస్వామి గౌడ్‌లను జిల్లా ఎస్పీ తన ఛాంబర్‌లో మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రజల మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది చేసిన సేవలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ గుర్తింపుతో ప్రజలకు మరింత సేవలందించేలా కృషి చేయాలని, , అలాగే విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అధికారుల సూచనలు పాటిస్తూ ప్రజలకు సేవ చేయడంలో తమ వంతు భాధ్యతగా కృషి చేయాలని సూచించారు.

ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురావాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

300 పడకల ఆసుపత్రిని ప్రారంభించి రోగులకు వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రుల సమస్యలపై జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మధుసూదన్‌రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై అధ్యయనం చేశామని, ఈ సందర్భంగా రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెచ్చారని అన్నారు. జిల్లా కేంద్రంలో 300 పడకల ఆస్పత్రిని రోగులకు అందుబాటులోకి తీసుకురావడంలో కాలయాపన చేయడంతో రోగులకు మెరుగైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి రోగులకు సంఖ్యకు సరిపోవడం లేదని , దీంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. అల్లంపూర్‌లో ఉన్న ఏరియా ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురావాలని, లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన ఆస్పత్రిని ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా అయిజ కొత్తపల్లి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు సొంత భవనాలు లేకపోతే మెరుగైన వైద్యం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెరిగిన జనాభాకు అనుగుణనంగా జిల్లాలో నూతన పీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని, రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులు సరఫరా చేయాలని, జిల్లా కేంద్రంలో ఆయుష్ కు ప్రత్యేక ఆస్పత్రిని నిర్మించి ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులు, వైద్య సిబ్బంది, పరిక రాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో తాగునీరు, మరుగుదొడ్లు , ఇన్వే టర్ , ఆక్సిజన్ ప్లాంట్ ,ఆరో ప్లాంట్ , అగ్నిమాపక సేఫ్టీ తది తర కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రభుత్వ వైద్యం పై ప్రజలు నమ్మకం కోల్పోయి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో కోట్లలో



పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ క్వాస్,ఎన్ఆర్‌హెచ్ఎం, మాతా శిశు సంరక్షణ వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ పెంచాలని, విచ్చలవిడిగా వసూలు చేస్తున్న అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టాలని, గ్రామీణ ప్రాంతాలలోని కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు పరిధికి మించి వైద్యం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు దేవదాసు, మేకల నరసింహులు, మోష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రోబోటిక్స్‌పై వర్క్‌షాప్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోబోటిక్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు (వర్క్ షాప్)ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గద్వాల ప్రాంతంలో అక్షరాస్యత లో వెనుకబడిన ప్రాంతంగా నిలబడేది. కానీ ఇప్పుడిప్పుడే గద్వాల అక్షరాస్యత శాతం పెరుగుతోందని అన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ రకాల టెక్నాలజీలు రావడంతో విద్యార్థుల్లో మంచి నైపుణ్యత కలుగుతుందని తెలిపారు. ఇటీవలే గద్వాలలో సైన్స్ ఫెయిర్‌లో పాఠశాలలో విద్యార్థులు టెక్నాలజీ సైన్స్ రోబోటిక్ సంబంధించిన వాటిపై ప్రయో గాలను చేసి వాటిపై వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులలో చదువుతో పాటు ఇలాంటి టెక్నాలజీ రోబోటిక్ సంబంధించిన విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వివిధ దేశాలలో రోబోటిక్స్ సంబంధించిన రోబోటిక్స్‌ను ఉపయోగించి ఎంతోమంది ప్రయోగాలు చేస్తూ వాటిని వాడుకోవడం జరుగుతుందని



తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో కూడా రోబోటెక్నో ద్వారా రోగులకు ఆరోగ్య సమస్యలు పరిష్కరించే విధంగా జరుగుతుందని తెలిపారు. గతంలో కంటే గద్వాలలో విద్యా వ్యవస్థ పై లో నర్సింగ్ కాలేజీ డిగ్రీ కాలేజీ మహిళ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు చదువుకోవాలని, అన్ని రకాల సదుపాయాలతో విద్యార్థులకు వివిధ ప్రాంతాల వెళ్లే పరిస్థితి లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో కూడా ఈ ప్రాంతంలోని విద్యార్థులకు వివిధ రంగాలలో నైపుణ్యతను కలిగించే విధంగా రోబోటిక్స్, టెక్నాలజీ సంబంధించిన వంటి శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ పూడూరు కృష్ణ, మాజీ ఎంపీపీ విజయ్, కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని మదన పల్లి గ్రామానికి చెందిన మొగిలన్నకు రూ.60 వేల చెక్కును చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ , భాస్కర్ రెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం చింతరేవుల గ్రామానికి చెందిన శ్రీను చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.13,500ల చెక్కు, గుడ్డెం దొడ్డి గ్రామానికి చెందిన కృష్ణకు రూ. 28,000ల చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జి వేణుగోపాల్, మాజీ సర్పంచ్ రఘు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దౌలత్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామస్తులంతా సోదరభావంతో మెలగాలి : సీఐ

నవతెలంగాణ - మల్దకల్

గ్రామస్తులు సోదర భావంతో మెలగాలని గద్వాల సీఐ టంగుటూరి శ్రీను అన్నారు. మంగళవారం మండలంలోని అమరవాయి బిజ్వారం గ్రామాలలో ఎస్ఐ నందికర్‌తో కలిసి సీఐ పర్యటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలోని ప్రజలంతా సోదరభావంతో మెలగాలని అన్నారు. ఏవైనా సమస్యలుంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాలలో యువకులు గంజాయి తదితర మత్తుపదార్థాల వ్యసనాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకో వాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలైన కోడి పందాలు, పేకాట, డ్రగ్స్ తదితర వాటిపై తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు వస్తే గ్రామాలలో పరిష్కరి ంచుకోవాలని, లేని పక్షంలో తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిగే ప్రమాదాలకు వారి కుటుంబం ఎంతో నష్టపోతు ందన్నారు. రైతులు వ్యవసాయ పొలాలలో వాడిన



క్రిమిసంహారక మందులను మిగిలిన పక్షంలో వాటిని అక్కడే పారబోయాలని, స్టాక్ పెట్టుకోరాదని సూచించారు. క్షణికా వేశాలకు లోనై మిగిలిన క్రిమిసంహారక మందులు తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదని ఈ సందర్భంగా సీఐ గుర్తు చేశారు. ఎస్ఐ నందికర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గ్రామాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం లేదని అన్నారు. ఎలాంటి సమస్యలున్న తమ శాఖపరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎలాంటి సమస్యలు లేవని, ప్రస్తుతం కొన్ని సమస్యలు వస్తున్నా వాటిని గ్రామంలోని పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యరెడ్డి , పోలీసు సిబ్బంది , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా జమ్మిచెడు గ్రామానికి చెందిన బోయ వాల్మీకి సంఘం నాయకులు వెంకటరాముడు, జమ్ములమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వాల్మీకి బోయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివేకనంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-అలంపూర్

ఈనెల 12న నిర్వహించనున్న వివేకానంద జయంతి జయంతి సందర్భంగా మంగళవారం అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ గాంధీ పాఠశాలలో వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని రూ.5వేలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్లశివ నాగరాజు , రెండవ బహుమతిని రూ. 4వేలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(హెచ్) విద్యార్థి మోక్షేశ్వర్, మూడో బహుమతిని రూ. 3వేలను ప్రభు త్వ జూనియర్ కళాశాల విద్యార్థి జబీనా, నాలుగో బహుమతిని రూ.2 వేలను అనుష కస్తూర్బా కళాశాల విద్యార్థిని



అనుష గెలుచుకున్నారు. ఈ పోటీల్లో మొత్తం 10 ఉన్నత పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఈదన్న, అధ్యాపకులు రాజు, శ్రీ వివేకానంద యూత్ సభ్యులు ముస్తఫా, రంగస్వామి, కామాక్షి, సంజీవ నాయుడు, ప్రశాంత్ పాల్గొన్నారు.

డీపీఓకు వినతి



నవతెలంగాణ - మల్దకల్

చికెన్‌షాప్ నిర్వాహకులు కోళ్ల వ్యర్థ పదార్థాలను డంపింగ్ యార్డులో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మంగళవారం డీపీఓకు వినతి అందజేశారు. మండలంలోని వాయిలకుంట దగ్గర చికెన్‌షాప్ నిర్వహకులు కోడి వేస్ట్ పదార్థాలు అక్కడ వేయడంతో కుక్కలు వాటిని తినడానికి వచ్చి రోడ్డుకు అడ్డంగా తిరుగు తుండడంతో ప్రమాదాలు జరిగి మనుషులు చనిపోయిన సంఘ టనలు లేకపోలేదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కోడి వ్యర్థా లను అక్కడ వేయడం దుర్వాసన వెదజ ల్లుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్ర మంలో నడిగడ్డ హక్కులు పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్ , జోగులాంబ గద్వాల జిల్లా ఆర్ఎస్పీ టీమ్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ తదితరులు పాల్గొన్నారు.

కాలినడకే శరణ్యం..!

- బస్సు సౌకర్యం కరువు
- ప్రైవేట్ వాహనాలే దిక్కు..
- బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల, విద్యార్థుల వేడుకోలు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని కొల్లూరు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం గ్రామస్తులు, విద్యార్థులు స్టేజిపైకి నాలుగు కిలోమీటర్లు కాలినడక నడిచి పోయివచ్చే పరిస్థితి నెలకొంది. గ్రామం నుంచి నిత్యం దాదాపు దాదాపు 50



ఫైల్‌ఫోటో

మందికిపైగా విద్యార్థులతో పాటు సమస్తపూర్, కొల్లూర్ గ్రామాల ప్రజలు విద్యార్థులు నారాయణపేట, మక్తల్‌కు రాక పోకలు కొనసాగిస్తుంటారు. కొల్లూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేని కారణంగా నాలుగు కిలోమీటర్లు నడిచి కొ ల్లూరు గేట్ చేరుకుని బస్సుకు వెళ్లే పరిస్థితి నెలకొన్నదని ప్రయా ణికులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రామానికి సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం బస్సు సౌకర్యం లేకపోవడంతో చేసేది ఏమీ లేక ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నదని సమస్త పూర్ , కొల్లూర్ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గ్రామా నికి బస్సు సౌకర్యం లేకపోవడంతో నారా యణపేట, మక్తల్ కు వెళ్లేందుకు సకాలంలో పాఠశాలలకు చేరుకోలేక పోతు న్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా ర్థులు ఇంటికి చేరుకోవాలంటే రాత్రి అవుతుందని కుటుం బ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్లూర్ గ్రామా నికి బస్సు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయి ందని గ్రామస్తులు, విద్యార్థులు పేర్కొంటున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి..

కొల్లూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. గతంలో కొల్లూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డీఎంకు కలిసి వినతిపత్రం అందించిన ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కొల్లూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

- దేవిడ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు
42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నవతెలంగాణ-వంగూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అందులో బీసీలకు ఇచ్చిన 42శాతం రిజర్వే షన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంగూరు మండ ల బీసీ అధ్యక్షులు ఎడ్ల సంతోష్ యాదవ్ కాంగ్రెస్ ప్రజల కు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా మోసం చేస్తుం దని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీల కు కేటాయించకపోతే ఆ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తెల పాలని ప్రజలను కోరారు. 1, 2 ఉన్న అగ్రకులాల వారికి పదవులను కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీలకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

పండ్లను పంపిణీ



నవతెలంగాణ-తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో వున్నా మైనార్టీలు యువకులు మంగళవారం హజ్రత్ కాజా గరీబ్ నవాజ్ గంధం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్ అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, ఇబ్రహీం, అవేష్, అఖిల్, జావీద్, నసీర్, సాజిద్, మోస్సిన్, ఖాజాబాబా, ఖాజా మైనుద్దీన్, ఆఫ్ సోహెల్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన మదన్మోహన్(42) అనే వ్యక్తి మంగళవారం హఠాత్తుగా గుండెపోటుకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అనంతరం అంబులెన్సులో నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి వెళ్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్
డివిజన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అచ్చంపేట

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అచ్చం పేట డివిజన్ కమిటీని జిల్లా అధ్యక్షులు దేవర పాక ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బి.లాలయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా తాండ్ర తిరుపతయ్య మాదిగ, కోశాధికారిగా డి.బాలస్వామి మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజశేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మహేష్ మాదిగ, జిలకర మల్లేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా ఆలేటి పీటర్ మాదిగ డివిజన్ కమిటీ ఎన్నుకున్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు మందకష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వారికి మద్దతుగా ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కచ్చితంగా అమలు చేయాలని కమిటీకి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ సూచించారు. అనంతరం జనవరి 11న జరగనున్న మేధావుల సదస్సు వాళ్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఒగ్గు సుదర్శన్ మాదిగ, ఎం.నారాయణ మాదిగ, జిల్లా కమిటీ బాధ్యతలు ఎస్.వెంకటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చూపు సుంకిరెడ్డి వైపు

- మానవులలో మహనీయులు వీరే
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం
- ప్రజల మన్ననలను పొందుతున్న సుంకిరెడ్డి
- స్కిల్ ఫ్యాక్టరివైపు అడుగులు..



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పూవు పుట్టగానే పరిమలిస్తోంది అన్న మాట ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని చూస్తే... మనకు తెలుస్తోంది. ఎవరైనా పది రూపాయలు ఇవ్వడానికి పదిరకాలుగా ఆలోచిస్తారు. రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు ఆశించి సేవలు చేసేవారిని మనం చూస్తాం. మూడు ఏళ్ల నుండి ఆయన ఐక్యత ఫౌండేషన్ ద్వారా చేసే సేవలు బడుగు బలహీన వర్గాల వారి జీవితాలలో వెలుగులు నింపాయి అనడంలో అతిశయోక్తి కాదు. తనకు రెండు సార్లు ప్రజల నుండి ఎమ్మెల్యేగా నిలబడాలని కోరినా అదిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే కావాలన్న కోరికను తృణప్రాయంగా వదులుకున్నారు. అయినా మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ఆయన అహర్నిశలు కృషి చేశారు. ఆయన సేవలు చూస్తుంటే మానవులలో మహనీయులు అంటే ఇలాగే ఉంటారేమో అనిపిస్తోంది. ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలు ఈప్రాంత ప్రజలకు తెలిసినవే. ఐక్యతా ఫౌండేషన్ ట్రస్టు ఆద్వర్యంలో కోట్లు ఖర్చు చేసి ప్రజా సేవలు అందిస్తున్నారు. ఇటీవల రూ. కోటి ఖర్చుతో శంకర నేత్రాలయ ద్వారా కంటి పరీక్షలు చేసి ఉచిత అద్దాలు, పరీక్షలు నిర్వహించారు. కంటి వెలుగు పొందిన వారు ఆయనను దీవిస్తూ... మీకు మరింత శక్తి రావాలి... మిమ్ములను ఒక ప్రజాప్రతినిధిగా చూడాలని దీవెనలు అంది స్తున్నారు. ఇక కొత్త ఆలయాలు, కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని పునర్నిర్మాణం చేస్తున్నారు. మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని నిర్మించడానికి రూ. 6 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికీ అంబులెన్సుల సౌకర్యం ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించు కుంటున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం కోసం పోటీ పడే శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎస్ఐ, పోలీసు ఉద్యోగాలకు సమాయతం చేశారు. వందలాది మందికి శిక్షణ ఇస్తే...అందులో మేజార్టీ సభ్యులు ఉద్యోగాలు పొందారు. కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు పాత వాటి పునరుద్ధరణ చేయించారు. ఈ ప్రాంత ప్రజల గుండెల్లో గూడును కట్టుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకాలీన రాజకీయాలలో విజయం సాధించాలని అభాగ్యులు ఈ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

మెదడుకు మేత స్కిల్ ఫ్యాక్టరీ

నేను అనేక సార్లు యువత గురించి ఆలోచించాను. డిగ్రీలు పీజి చదవి వ్యవసాయం చేసే వారు ఉన్నారు. ఐటి చదువులు చదివిన వారు సైతం వారి చదువుకు సంబంధం లేని ఉద్యోగం చేస్తున్నారు. అందుకే మెదడుకు మేత వేసే విదంగా నేను యువతలో దాగి ఉన్న మేదస్సును వెలికి తీసి వారిని ప్రయోజకులుగా తీర్చి దిద్దడం లక్ష్యంగా నేను స్కిల్ ఫ్యాక్టరీ పెడుతున్నారు. ఇందుకు మేధావులు, సాంకేతి నిపుణులు తగిన సూచనలు సలహాలు ఇవ్వగలరని కోరుతున్నాను.



మాకు మార్గదర్శి
చింతకాయల శివ, గుంతకోడూరు, తాడూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

నేను డిగ్రీ పూర్తి చేశాను. నాకు ఎక్కడ పోయినా సరైన ఉద్యోగం ఇవ్వలేదు. అందుకే హైదరాబాద్‌లోని అరామ్‌గర్‌లో పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాను. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఏర్పాటు చేసే స్కిల్ ఫ్యాక్టరీ మాబోటి యువతకు బరోసా ఇస్తుందన్న నమ్మకం మాకుంది.

ఇప్పటి వరకు ఎవరూ చేయని సాహసం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేయబోతున్నారు. నైపుణ్యం పెంపు చేయడానికి తద్వార ఇతర కంపెనీలలో ఉపాధి కల్పించడానికి స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నారు. అది కల్వకుర్తి ప్రాంతంలోనే కావడం విశేషం.

ఇది శాస్త్రీయ ఆలోచన ఉన్నవారికే సాధ్యం. సమాజంలో యువతకు ఏమి కావాలి.. ఇప్పుడు వారు ఏమి ఆలోచిస్తున్నారు. వారు చదివిన చదువుకు తగిన ఉపాధి లభిస్తోందా అన్న ఆలోచనతో ఆయన అనేక సార్లు తర్జన బర్జన చేసి స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నారు. ఇదే ఏర్పాటు జరిగితే.. ఇక నైపుణ్యం లేదన్న వాదనే రాదు. కంపెనీ బారులు తీరిన నిరుద్యోగులు నైపుణ్యం లేదన్న కారణం చూపి తిప్పి పంపే యాజమాన్యాలు ఇక ఉండనే ఉండరు. యజమాన్యాలకు కావల్సిన యువతను తీర్చిదిద్దే పనిలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఉన్నారు. ఇప్పుడు కల్వకుర్తితో పాటు ఉమ్మడి జిల్లా యువత టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వైపు చూస్తున్నారు.



